2024(2)THCR

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్.

గౌరవనీయ న్యాయమూర్తి సూరేపల్లి నందా

రిట్ పిటిషన్ నెం: 31167/ 2013

తీర్పు తేదీ: 15.04.2024

బొల్ల ఉదయ్ కుమార్
వర్సెస్
తెలంగాణ రాష్ట్రం మరియు ఇతరులు

ఉత్తర్వు:

పిటిషనర్ తరపున హాజరైన న్యాయవాది శ్రీ A.ఫణి భూషణ్, 1 వ ప్రతివాది తరపున హాజరైన ఉన్నత విద్య శాఖ ప్రభుత్వ న్యాయవాది మరియు ప్రతివాది నెం. 2 మరియు 3 ల తరపున హాజరైన స్టాండింగ్ కౌన్సిల్ శ్రీ Ch.జగన్నాథ రావు వాదనలు విన్నాను.

2. పిటిషనర్ ఈ క్రింది అభ్యర్థన కోరుతూ ఈ కోర్టును ఆశ్రయించారు :

> "రిట్ లేదా ఉత్తర్వు లేదా ఆదేశాలను జారీ చేయుటకు, ప్రతివాదుల చర్యను ప్రకటించుటకు ప్రత్యేకంగా, అతను ఓపెన్ కేటగిరీలో తాత్కాలికంగా కేటాయించిన సీటును 1వ దశ కౌన్సెలింగ్ లో M.Com (మార్కెటింగ్) లో 76 వ ర్యాంక్ ను పొందినప్పటికి 2వ ప్రతివాది/విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ కామర్స్ (మార్కెటింగ్) లో పిటిషనర్‌కు ప్రవేశాన్ని నిరాకరించినందుకు, మరియు పిటిషనర్‌ను Rs.20,800/- కోర్సు ఫీజు చెల్లించమని బలవంతం చేసినందుకు, మరియు ఆ కేటాయింపును రద్దు చేయడం ఏకపక్షమైన, చట్టవిరుద్ధమైన, అన్యాయమైన, అనవసరమైనదైనందున అలాగే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 16 మరియు 21 లను ఉల్లంఘించడంతో పాటు రాష్ట్రపతి ఉత్తర్వులకు వ్యతిరేకంగా వ్యవహరించినందున 3 వ ప్రతివాది చర్యను ప్రకటించుటకు మాండమస్ రిట్ ను జారీ చేయుటకు, మరియు తదుపరి ప్రయోజనాలతో పాటు, కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ టెస్ట్, 2023 ప్రకారం పిటిషనర్‌ను M.Com (మార్కెటింగ్) లో చేరడానికి ప్రతివాదులను అనుబంధ ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ ఈ రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది."

3. <u>ప్రస్తుత రిట్ పిటిషన్ కు మద్దతుగా దాఖలు చేసిన అఫిడవిట్ లో పిటిషనర్ చేసిన వాదనల ప్రకారం పిటిషనర్ కేసు క్లుప్తంగా ఈ క్రింది విధంగా ఉంది :</u>

ఎ) పిటిషనర్ వెనుకబడిన వర్గానికి మరియు పేద కుటుంబ నేపథ్యానికి చెందినవారు. పిటిషనర్, ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి B.Com లో పట్టభద్రుడయ్యాడు మరియు పిటిషనర్ యొక్క అకడమిక్ స్టడీస్‌తో పాటు సివిల్ సర్వీసెస్ పరీక్షకు సిద్ధమయ్యాడు. 3వ ప్రతివాది/ విశ్వవిద్యాలయం కామర్స్ అధ్యాపకుల కొరకు చేసిన ప్రకటన ద్వారా 2వ ప్రతివాది/ విశ్వవిద్యాలయం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా మాస్టర్ ఆఫ్ కామర్స్ (M.Com) ప్రవేశ కోర్సు కు పిటిషనర్, ఆన్లైన్ లో దరఖాస్తు చేశారు.

బి) పిటిషనర్‌కు పరీక్ష తేదీని 09.07.2023 గా సూచిస్తూ హాల్ టిక్కెట్ నెం.51095770321 ను జారీ చేశారు మరియు పిటిషనర్, కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ కు పేర్కొన్న తేదీన హాజరయ్యారు. ప్రతివాది / విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను ప్రకటించింది, అక్కడ పిటిషనర్ కు 56 మార్కులతో 76వ రాష్ట్ర ర్యాంక్‌ను పొందిన ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసాడు.

సి) పిటిషనర్ ఆన్లైన్ ద్వారా మొదటి దశ కౌన్సెలింగ్లో పాల్గొన్నాడు, ప్రాథమిక సర్టిఫికేట్ ధృవీకరణ మరియు పిటిషనర్ యొక్క అన్ని అర్హత ప్రమాణాలను సంతృప్తి పరచిన తరువాత యూనివర్సిటీ తాత్కాలికంగా అడ్మిషన్ను కేటాయించింది మరియు వెబ్ ఆప్షన్ను ఎంచుకోవడానికి సైట్ అందుబాటు లో ఉందని తెలియజేసింది. పిటిషనర్, 23.09.2023 న వెబ్ ఆప్షన్లను ఎంచుకున్నాడు మరియు పిటిషనర్ కు 2వ ఎంపిక కళాశాలలో అనగా హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్ లో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ లో రెగ్యులర్, ఓపెన్, జనరల్ కేటగిరీ కింద M.Com (మార్కెటింగ్) లో సీటు కేటాయించబడింది. పిటిషనర్ 30.09.2023 న కోర్సు ఫీజు Rs.20,800/- లను లావాదేవీ ID C22988634 తో చెల్లించి రసీదు కార్డును డౌన్లోడ్ చేసుకున్నాడు.

డి) పిటిషనర్ పైన పేర్కొన్న కోర్సుతో సంతృప్తి చెందకపోవడంతో, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ లో M.Com (ఫైనాన్స్) కోర్సు కొరకు, కేవలం ఒకే కళాశాలలో అనగా హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్ లో అనగా 2 వ ప్రతివాది/యూనివర్సిటిలో పిటిషనర్ 2 వ దశ కౌన్సెలింగ్ లో పాల్గొని, 14.10.2023 న ఎంపికలను ఎంచుకున్నాడు. 29.10.2023 న వెబ్సైట్ ద్వారా తాత్కాలిక కేటాయింపు స్థితిని తనిఖీ చేస్తున్నప్పుడు, తనకు సీటు కేటాయించబడలేదని పిటిషనర్ కనుగొన్నారు. పర్యవసానంగా, పిటిషనర్ విచారణ ఐడి 115423 తో ఇ-మెయిల్ ద్వారా "కేటాయించిన సీటు

రద్దు చేయబడింది" అనే సబ్జెక్టుతో ఫిర్యాదు చేశారు. గతంలో విశ్వవిద్యాలయం 29.10.2023 న రసీదుని జారీ చేస్తూ కేటాయించిన M.Com (మార్కెటింగ్) కోర్సు సీటుకు పిటిషనర్ తన అభ్యర్థిత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలని 2వ ప్రతివాది  అభ్యర్థించారు, కానీ ఇప్పటి వరకు ఎటువంటి ప్రతిస్పందన లేదు.

ఇ) వేరే మార్గం లేనందున, యూనివర్సిటీ హెల్ప్ లైన్ నంబర్ల ద్వారా పిటిషనర్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీటు రద్దు గురించి ప్రతివాది/విశ్వవిద్యాలయాన్ని అడిగి తెలుసుకున్నారు.  ఆ తరువాత, పిటిషనర్ ప్రతివాది/విశ్వవిద్యాలయానికి స్థానికేతరుడు/నాన్ లోకల్ అని ప్రతివాది/విశ్వవిద్యాలయం సమాధానం ఇచ్చింది.

ఎఫ్) ఆ మేరకు పిటిషనర్ స్వస్థలం అయిన సూరా   ట జిల్లాలోని సంబంధిత తహసీల్దార్ నుండి నివాసం-కమ్-లోకల్ ఏరియా సర్టిఫికేట్ ను తెచ్చుకున్నాడు, మరియు 2 వ ప్రతివాదిత విశ్వవిద్యాలయంలో మునుపటి 2023 కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ కు అర్హత పొందే ఏడు సంవత్సరాలకు బదులుగా పిటిషనర్ వరుసగా నాలుగు విద్యా సంవత్సరాలు నివాసి అని స్పష్టంగా తెలుస్తుంది.  2వ ప్రతివాది చర్యతో వ్యధితుడైన పిటిషనర్, ప్రస్తుత రిట్ పిటిషన్ను దాఖలు చేశారు.

<u>రికార్డులను పరిశీలించాము :</u>

4. ప్రతివాది నెం.2 మరియు 3 కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు మరియు ముఖ్యంగా, పేరా 2 ఈ క్రింది విధంగా ఉంది :

> “2) పిటిషనర్ దాఖలు చేసిన అఫిడవిట్లోని వివిధ పేరాలకు ప్రతిస్పందనగా, CPGET కన్వీనర్ మరియు డైరెక్టర్ నిర్దేశించిన ప్రోటోకాల్‌లకు మరియు మొత్తం ప్రక్రియ యొక్క సమర్థతను నిర్ధారించడానికి అనుగుణంగా తమ విధులను శ్రద్ధగా నిర్వహించారని నేను సమర్పిస్తున్నాను. తేది 10.07.1979 నాటి ప్రభుత్వ ఉత్తర్వు G.O.No.646 ప్రకారం, పిటిషనర్ తన SSC మరియు ఇంటర్మీడియట్ విద్యను మన రాష్ట్రంలోనే పూర్తి చేసినప్పటికీ, స్థానికేతర/నాన్ లోకల్ వ్యక్తిగా గుర్తించబడ్డాడు.  M.Com కోర్సులో ప్రవేశానికి సంబంధిత అర్హత పరీక్ష B.Com అని కూడా సమర్పించబడినది.  CPGET-2023 కు జత చేసిన అనుబంధం-I ప్రకారం పేరా (7)లో పేర్కొన్న సాధారణ నియమాలు, నిబంధనలు మరియు సూచనలు ఉన్న ప్రకారం, పిటిషనర్ సంబంధిత అర్హత B.Com పరీక్షలో ఇతర

రాష్ట్రం నుండి ఉత్తీర్ణత సాధించినందున స్థానికేతరుడుగా గుర్తించబడినాడు. అందువల్ల అతని ర్యాంకింగ్ ప్రకారం అతను M.Com (మార్కెటింగ్) లో ప్రవేశానికి పరిగణించదగిన జోన్లోకి రావడం లేదు. అయితే, పొరపాటు కారణంగా పిటిషనర్ కు మొదటి దశ కౌన్సిలింగ్ లో M.Com కామర్స్ లో ప్రవేశం కల్పించారు. అయితే నిబంధనల ప్రకారం పొరపాటును సరిచేసిన తరువాత పిటిషనర్ కు M.Com. (IS) అనగా అదే కళాశాలలోని మరొక శాఖలో నాన్-లోకల్ విభాగంలో ప్రవేశం కల్పించారు. ఈ వర్గీకరణ మన రాష్ట్రంలో ఉన్నత విద్యా కోర్సులలో తదుపరి ప్రవేశానికి అర్హతను నిర్ణయించడంలో కీలకమైనది. తదుపరి ఉన్నత విద్య కోసం దరఖాస్తు ఫారం లో అభ్యర్థి స్థానిక అభ్యర్థి అని పేర్కొన్నప్పటికీ, కాని ఆఖరి ధృవీకరణలో అతని విద్యా ధృవీకరణ పత్రాల ప్రకారం అతను స్థానికేతర వర్గానికి చెందినవాడని కనుగొనబడింది. ఫలితంగా, తాత్కా కంగా కేటాయించబడిన ప్రవేశం రద్దు చేయబడింది.

జి.ఓ. నం. 646 కు అనుసరించి CPGET ప్రవేశ ప్రక్రియలో పేర్కొన్న మార్గదర్శకాలను అనుసరించే నిబద్ధతను, అలాగే న్యాయం మరియు పారదర్శకతను ప్రోత్సహించడం అని ఉద్ఘాటిస్తుంది. ఇది అభ్యర్థులను వారి స్థానిక లేదా నాన్-లోకల్ హోదా ఆధారంగా మూల్యాంకనం చేయడాన్ని నిర్ధారిస్తుంది, ఇది సమానమైన మరియు న్యాయమైన ఎంపిక ప్రక్రియకు దోహదం చేస్తుంది.

5. జనరల్ విద్యార్థులకు జారీ చేయబడిన తాత్కాలిక కేటాయింపు ఉత్తర్వును పరిశీలిస్తే, సీటు కేటాయింపు తాత్కాలికమని మరియు కేటాయించబడిన కళాశాల యొక్క అధికారి ద్వారా అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లను ధృవీకరించిన తర్వాతే అది నిర్ధారించబడుతుందని ప్రతివాదుల తరపు న్యాయవాది సమర్పించారు. ఎ. పి. ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ ఆఫ్ అడ్మిషన్) ఆర్డర్, 1974 మరియు ముఖ్యంగా క్లాజ్ బి ప్రకారం ప్రవేశ నియమాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

"క్లాజ్ బి: స్థానిక అభ్యర్థి :

1. ఏదైనా అధ్యయన కోర్సులో ప్రవేశానికి అభ్యర్థి స్థానిక ప్రాంతానికి సంబంధించి స్థానిక అభ్యర్థిగా పరిగణించబడాలి :

i) అభ్యర్థి సంబంధిత అర్హత పరీక్ష రాసిన విద్యా సంవత్సరంతో ముగిసే విధంగా, వరుసగా కనీసం నాలుగు విద్యా సంవత్సరాలు ఆ స్థానిక ప్రాంతంలోని విద్యాసంస్థలో లేదా విద్యాసంస్థల్లో చదివితే, అతను/ఆమె స్థానిక అభ్యర్థిగా పరిగణించబడతారు.

లేదా

ii) అతను/ఆమె సంబంధిత అర్హత పరీక్ష రాసిన లేదా మొదటిసారిగా అర్హత పరీక్ష రాసిన విద్యా సంవత్సరంతో ముగిసే వరుసగా నాలుగు విద్యా సంవత్సరాలలో ఏదైనా మొత్తం కాలం లేదా ఏదైనా భాగంలో అతను/ఆమె ఏ విద్యాసంస్థలోనూ చదవకపోతే, అతను/ఆమె సంబంధిత అర్హత పరీక్ష ప్రారంభమైన తేదీకి ముందు నాలుగు సంవత్సరాల పాటు ఆ స్థానిక ప్రాంతంలో నివసించి ఉంటే, అతను/ఆమె స్థానిక అభ్యర్థిగా పరిగణించబడతారు.

2. ఏదైనా స్థానిక ప్రాంతానికి సంబంధించి ఉప–పేరా 1 (i) కింద స్థానిక అభ్యర్థిగా పరిగణించబడని ఏదైనా అధ్యయన కోర్సులో ప్రవేశానికి అభ్యర్థిః

(ఎ) అతను/ఆమె సంబంధిత అర్హత పరీక్ష రాసిన లేదా మొదటిసారిగా అర్హత పరీక్ష రాసిన విద్యా సంవత్సరంతో ముగిసే విధంగా, రాష్ట్రంలోని విద్యాసంస్థలో వరుసగా కనీసం ఏడు విద్యా సంవత్సరాలు చదివితే, అతను/ఆమె కింద పేర్కొన్న వాటికి సంబంధించి స్థానిక అభ్యర్థిగా పరిగణించబడతారు :

i) ఆ ఏడేళ్ల కాలంలో అతను/ఆమె ఎక్కువ కాలం చదివిన స్థానిక ప్రాంతాన్ని, అతను/ఆమెకు సంబంధించిన స్థానిక ప్రాంతంగా పరిగణించాలి.

లేదా

(ii) రెండు లేదా అంతకంటే ఎక్కువ స్థానిక ప్రాంతాల్లో చదివిన కాలం సమానంగా ఉంటే, చివరిగా చదివిన స్థానిక ప్రాంతాన్ని అతను/ఆమెకు సంబంధించిన స్థానిక ప్రాంతంగా పరిగణించాలి.

లేదా

బి) అతను/ఆమె సంబంధిత అర్హత పరీక్ష రాసిన విద్యా సంవత్సరంతో ముగిసే విధంగా, లేదా మొదటిసారిగా సంబంధిత అర్హత పరీక్ష రాసిన విద్యా సంవత్సరంతో ముగిసే విధంగా, ఆ ఏడాది కాలంలో ఏదైనా స్థానిక ప్రాంతంలోని విద్యాసంస్థలో చదివి, అయితే

ఆ ఏడాది కాలంలో రాష్ట్రంలో మొత్తం కాలం నివసించినా, అతను/ఆమెకు సంబంధించి స్థానిక అభ్యర్థిగా పరిగణించాలి.

(i) ఆ ఏడాది కాలంలో అతను/ఆమె ఎక్కువ కాలం నివసించిన స్థానిక ప్రాంతాన్ని పరిగణించాలి.

(ii) అతను/ఆమె రెండు లేదా అంతకంటే ఎక్కువ స్థానిక ప్రాంతాల్లో నివసించిన కాలాలు సమానంగా ఉంటే, ఆ సమాన కాలాలలో చివరిగా నివసించిన స్థానిక ప్రాంతాన్ని పరిగణించాలి.

6. అమలులో ఉన్న ప్రవేశ నిబంధనలను సూచిస్తూ ప్రతివాది తరపున హాజరైన న్యాయవాది, పిటిషనర్ ఢిల్లీలో గరిష్ట వ్యవధి చదివారని, పిటిషనర్ ఢిల్లీలో గ్రాడ్యుయేట్ అయ్యారని, అందువల్ల, పిటిషనర్, అడ్మిషన్ నిబంధనలలోని రూల్ 2 (ఎ) (ఐ) ప్రకారం స్థానికేతర వ్యక్తి అని వాదించారు.

7. పిటిషనర్ ప్రవేశాన్ని నియంత్రించే సంబంధిత ప్రత్యేకంగా అమలులో ఉన్న అడ్మిషన్ రూల్స్ యొక్క నియమం 2 (ఎ)(ఐ) ను పరిగణనలోకి తీసుకుని మరియు స్థానిక అభ్యర్థిని ఎవరనేది వివరిస్తున్న నియమం (బి) (పైన సూచించిన మరియు సేకరించిన) ను కూడా పరిగణనలోకి తీసుకుని, మరియు ప్రతివాది నెం.2 మరియు 3 లు దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లోని పేరా '2' లో చేసిన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకొని, రిట్ పిటిషన్ అర్హత లేనిది కాబట్టి కొట్టివేయబడింది. అయితే, ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు లేవు.

ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో ఉంటే, అవి ముగిసివేయబడినవి.

★★★